


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అరకు కాఫీ రుచిని దావోస్‌కు తీసుకెళ్లాం. ఇక ప్రపంచానికి పరిచయం చేయాలి. తెదేపా అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైసీపీ గంజాయిని ప్రమోట్ చేస్తోంది. గిరిజనాభివృద్ధికి నేను కృషి చేస్తే.. మన్యం పొట్టగొట్టడానికి జగన్ కృషి చేస్తున్నాడు. నమ్మించి గొంతు కోసే జగన్‌ను ఉపేక్షించొద్దు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

తరలిపోనున్న కంటైనర్ టెర్మినల్

ఇక కృష్ణపట్నం పోర్టు నిర్వీర్యమే: సోమిరెడ్డి

8

దీక్ష చేస్తున్న కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడికి టీడీపీ నేతల సంఘీభావం

దీక్ష భగ్నం చేసిన పోలీసులు

8

## ఉత్తరాంధ్రను మింగేస్తున్న

# వైసీపీ మాఫియా



- ఏజెన్సీలో లేటరైట్ తవ్వకాల ముసుగులో బాక్సైట్ తవ్వకాలు
- తవ్విన బాక్సైట్ భారతీ సిమెంట్‌కు తరలింపు
- నేను అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. జగన్ గంజాయిని చేస్తున్నాడు
- ధరల పెంపుతో పేదల నడ్డి విరిచిన ప్రభుత్వమిది
- గిరిజనులకు 16 సంక్షేమ పథకాలు రద్దుచేసిన జగన్
- టీడీపీ వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక
- మా ప్రభుత్వం రాగానే జీవో నం.3 పునరుద్ధరణ
- అరకు రా...కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు
- చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు

2

7

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



దేశ చరిత్రలో ఎన్నడూ చేయని సాహసం చేశాం. అక్క చెల్లెమ్మలకు 31.19 లక్షల ఇళ్లస్థలాలు ఇచ్చాం. బడుగులంతా నా వైపే. కుల అహంకార వ్యవస్థల దుర్మార్గంపై నా పోరాటానికి అంబేద్కరే స్ఫూర్తి.
విగ్రహావిష్కరణ సభలో సీఎం జగన్

పేదోళ్లకు విసిరినావు
సెంటు భూమి -ముక్కలు!
పెద్దోళ్లకు పంచినావు..
వేన వేల -ఎకరాలు!!

సాయాలూ సాహసాలు
ఔను.. నీకె తగునన్నా..!
శాండు, మైను సంపదంత
మాయమయ్యె -అందుకేన!!

అగ్రవర్ణ అహంపైన
నూరగానె కారాలు..
నమ్మి వేస్తిరా అడుగులు
తెలివిమీరె బడుగులు!?

బడుగు జనం బలమంతా
నీవైపని మురిసిపోకు..!
పగటి కలల లెక్కలన్నీ
తెల్లారితె చెదిరిపోవు!!

-మహాదేవ

## దళితులపై జగన్‌ది కపట ప్రేమ: వర్ల

7

బోగస్ ఓట్ల.. పాత్రధారులు, సూత్రధారులనూ శిక్షించండి

కేంద్ర ఎన్నికల సంఘానికి వర్ల రామయ్య లేఖ

## మతిచెలించి చంద్రబాబుపై విమర్శలు

మంత్రి కాకాణిపై మండిపడ్డ సోమిరెడ్డి

3

## ఎంతటి నియంతైనా ప్రజాభీష్టానికి తలొగ్గాల్సిందే



- జగన్ కర్కశపాలనలో అంగన్వాడీ చెల్లెమ్మలు బలి
- మరో 3 నెలల్లో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయం
- ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే న్యాయం చేస్తుంది
- అంగన్వాడీలకు లోకేష్ భరోసా

అమరావతి: ఎంతటి నియంతలైనా ప్రజాభీష్టానికి తలొగ్గక తప్పదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. జగన్ కర్కశ పాలనలో అంగన్‌వాడీ చెల్లెమ్మలు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజులు, రాజ్యాలు అంతరించిపోయి ప్రజాస్వామ్యం అమల్లోకి వచ్చాక తొలిసారిగా సుమారు అయిదేళ్ల క్రితం ఏపీ ప్రజలు పొరపాటున జగన్మోహన్ రెడ్డి అనే నయా నియంతకు అధికారమిచ్చారు. ఆయన అనాలోచిత, పిచ్చి నిర్ణయాలతో అన్నివర్గాల ప్రజలను అవస్థల పాలు చేస్తున్నాడు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ 40రోజులుగా అంగన్వాడీలు ఆందోళనలు చేస్తుంటే కనీస స్పందన లేకపోగా, విధుల్లోకి చేరకపోతే ఉద్యోగాలు పీకేస్తామని తన పాలేరు సజ్జలతో బెదిరింపులకు

- మిగతా 3లో..

## దళితద్రోహి జగన్‌కు..

# అంబేద్కర్ విగ్రహం తాకే అర్హత లేదు




- దళితులపై దమనకాండ పాపం భారీ విగ్రహం పెడితే పోతుందా?
- నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఎన్టీఆర్ ఉన్నపుడే అంబేద్కర్‌కి భారతరత్న
- టీడీపీ హయాంలోనే దళితులకు న్యాయం
- పచ్చటి కోనసీమలో చిచ్చుపెట్టారు, హింసకు కేంద్రంగా మార్చారు
- వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ప్రభంజనం ఖాయం
- వైసీపీకి కౌంట్ డౌన్ మొదలైంది
- కుదేలైన ఆక్వారంగాన్ని ఆదుకుంటాం

4

మండపేట రా... కదలిరా సభలో చంద్రనిప్పులు

# ఉత్తరాంధ్రను మింగేస్తున్న

# వైసీపీ మాఫియా



- ఏజెన్సీలో లేటరైట్ తవ్వకాల ముసుగులో బాక్సైట్ తవ్వకాలు
- తవ్విన బాక్సైట్ భారతీ సిమెంట్ కు తరలింపు
- నేను అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. జగన్ గంజాయిని చేస్తున్నాడు
- ధరల పెంపుతో పేదల నడ్డి విరిచిన ప్రభుత్వమిది
- గిరిజనులకు 16 సంక్షేమ పథకాలు రద్దుచేసిన జగన్
- టీడీపీ వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక
- మా ప్రభుత్వం రాగానే జీవో నం.3 పునరుద్ధరణ
- అరకు రా...కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు
- చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు

అరకు: ఏజన్సీ ప్రాంతంలో లేటరైట్ తవ్వకాల పేరుతో సీఎం జగన్ బాక్సైట్ తవ్వకాలు జరుపుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఉత్తరాంధ్రను వైసీపీ మాఫియా మింగేసిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరల పెంపుతో పేదల నడ్డి విరిచిన జగన్..టీడీపీ హయాంలో గిరిజనులకు అమలు చేసిన 16 సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. జీవో నం.3 రద్దుపై జగన్ నోరు మెదపలేదని, తమ ప్రభుత్వం రాగానే జీవో నం.3ను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలోని అరకులో శనివారం రా.. కదలిరా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు సమక్షంలో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు టీడీపీలో చేరారు. ఈ సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ....ఐదేళ్లలో గిరిజనులకు జగన్ రెడ్డి చేసిందేమిటని ప్రశ్నించారు. అరకు ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు నిలయం. ఎక్కడ చూసినా కాఫీ తోటలతో పచ్చని పంటలతో అందంగా ఉంటుంది. బంగారం పండించే భూములున్నాయి.. కానీ ప్రస్తుత పాలకులు పంటలకు గిట్టుబాటు ధరలు రాకుండా చేస్తున్నారని విమర్శించారు.

## 16 సంక్షేమ పథకాలు గిరిజనులకు రద్దు

జగన్ అధికారంలోకి వచ్చాక గిరిజనులకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. ప్రత్యేకంగా గిరిజనుల కోసం టీడీపీ ప్రవేశపెట్టిన 16 పథకాలు రద్దు చేశారు. గిరిజన విద్యార్థులు చదువుకోవడం జగన్ కు ఇష్టం లేదు..అందుకే 'ఎన్టీఆర్ విద్యోన్నతి' పథకం రద్దు చేశారు. నా హయాంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐటీలో కోచింగ్ లు ఇప్పించి గిరిజనులను ముందుకు నడిపించాం. విదేశాలలో ఎక్కడ చదువుకోవాలన్నా స్కాలర్‌షిప్ ఇచ్చాం. నైపుణ్యం కోసం శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తే జగన్ తొలగించారు. గిరిపుత్రిక కళ్యాణ పథకం, ఫుడ్ బాస్కెట్, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు రద్దు చేశారు. ట్రైకార్ ద్వారా కేంద్రం నుంచి వచ్చే రుణాలు సద్వినియోగం చేసుకోలేదు. గిరిజనులు విష జ్వరాల బారినపడకుండా ఇచ్చే దోమతెరలు కూడా రద్దు చేశాడు. పేదల ఆదాయం పెంచి ఖర్చు తగ్గించాల్సింది పోయి రక్తం తాగుతున్నారు. గిరిజనల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను టీడీపీ ఇస్తే.. జగన్ పట్టణ ప్రాంతాల్లో తీసేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలు పెట్టి కోతలు విధిస్తున్నారు. మొబైల్, ఫీడర్ అంబులెన్సులను టీడీపీ తెచ్చింది. 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత టీడీపీది. కానీ జగన్ 45 ఏళ్లకే ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? ఉచితంగా ఇళ్లు కడతానని చెప్పి ఒక్క ఇల్లుకూడా కట్టలేదు. గిరి నెట్ ద్వారా రూ.90 కోట్లతో 184 మొబైల్ టవర్లు ఏర్పాటు చేశాం..రూ.500 కోట్లతో అల్లూరి మ్యూజియం నిర్మాణం తలపెడితే దానిని జగన్ నిర్వీర్యం చేశాడని చంద్రబాబు విమర్శించారు.

## లేటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వకాలు

ఏజెన్సీలో బాక్సైట్ ఉంది..తవ్వడానికి వీలు లేదని నేను ఆనాడే చెప్పా. ఇప్పుడు జగన్ లేటరైట్ ముసుగులో బాక్సైట్ తవ్వుతున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు పోరాడితే వారిపై కేసులు బనాయించారు. బాక్సైట్ తవ్వకాలు చేసి దాన్ని జగన్ కంపెనీ అయిన భారతీ సిమెంట్స్ కు పంపుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను జగన్, ఆయన మాఫియా దోచేస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఒక్క కి.మీ రోడ్డు వేసిన పాపాన పోలేదు. గర్భిణులను డోలీలపై ఆసుపత్రికి తీసుకువెళ్లే దుస్థితిలో గిరిజన ప్రాంతాల్లో నెలకొందంటే కారణమెవరు? శృంగవరపుకోట మండలం చిట్టెంపాడుకు చెందిన గంగులు భార్య, బిడ్డ వైద్యం చనిపోయారు. మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి అంబులెన్సు లేక బైక్ పై ఇంటికి తీసుకెళ్లే పరిస్థితి వచ్చిందంటే ఎంత అవమానం.? జగన్ నొక్కే బటన్ వల్ల ఏమైనా లాభం వచ్చిందా? ఆయన నొక్కేది బొక్కుడు బటనే అని చంద్రబాబు దుయ్యబట్టారు.

**గంజాయిని ప్రమోట్ చేస్తోన్న వైసీపీ**

అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలి..ఎన్నో కాఫీలు ఉన్నా.. అరకు కాఫీకి ప్రత్యేకత ఉంది. నేను సీఎంగా ఉన్న సమయంలో దావోస్‌లో కూడా అరకు కాఫీని పరిచయం చేశా. భవిష్యత్తులో అరకు కాఫీని ప్రపంచం మొత్తానికి తీసుకెళ్తాం. మనం అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైసీపీ గంజాయిని ప్రమోట్ చేస్తోంది. అరకు కాఫీలో ఉన్న మంచి రుచి, గుణాలే ఇక్కడ ప్రజల్లోనూ ఉన్నాయి. ముంబైలో అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేస్తా. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తే ఏ రైతులైనా చెప్పిన పంట వేస్తారు. గిట్టుబాటు ధర లేకపోవటంతో రైతులు పెడదారి పట్టే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు.

## ధరల పెంపుతో నడ్డి విరుస్తున్నాడు

జగన్ ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల కొనలేని దుస్థితి. రేట్లు పెంచేసి పేదల నడ్డి విరుస్తున్నాడు. టీడీపీ ప్రభుత్వంలో వంటగ్యాస్ రూ.780 ఉంటే ఇప్పుడు రూ.1,100లకు చేరింది. ఆడబిడ్డలందరూ వంటగ్యాస్ పక్కన పెట్టి మళ్లీ కట్టెల పొయ్యి వాడే పరిస్థితి తీసుకొచ్చారు. ఆధునిక యుగం నుండి రాతియుగంలోకి పోయే పరిస్థితి వచ్చింది. కరెంటు ఛార్జీలు ఒకప్పుడు రూ.200 వచ్చేవి. ఇప్పుడు రూ.1,000 వస్తున్నాయి. నాడు ఫైబర్ నెట్ ద్వారా రూ.149కే ఇంటర్ నెట్, టీవీ అందించాం..దాన్ని రూ.350 చేశారు. మద్యంతో దోచేస్తున్నాడు. ఒకప్పుడు నాణ్యమైన మద్యం క్వార్టర్ రూ.70 ఉండేది. ఇప్పుడు రూ.250 చేశారు. జగన్ తెచ్చిన కల్తీ మద్యం తాగి 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారు. 30 వేల మంది చనిపోయారు. మూడు రాజధానులంటూ మోసం చేస్తున్నారు. విశాఖపట్నం అంటే ప్రేమ అని చెప్పాడు.. విశాఖపట్నంలో ఉన్న భూములు, ఆస్తులపైనే ప్రేమ. రిషికొండకు గుండు కొట్టి కేజీఎఫ్ మాదిరిగా చేస్తున్నారు. పోలవరాన్ని పూర్తి చేస్తానని గోదావరిలో ముంచేశారు. నాపై నమ్మకంతో నాడు 7 మండలాలు తెలంగాణ నుంచి ఏపీకి వచ్చాయి..వారికి న్యాయం చేసే బాధ్యత నాది. పోలవరం ముంపు మండలాలకు ప్రత్యేకంగా ఒక జిల్లా పెట్టి ఆదుకునే బాధ్యత టీడీపీది. టీడీపీ హయాంలో 72 శాతం పోలవరాన్ని పూర్తి చేశాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక



టీడీపీ హయాంలో కట్టించిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేసిందని చంద్రబాబు విమర్శించారు.

## జన్మభూమి స్ఫూర్తితో దత్తత తీసుకోవాలి

కుటుంబ వికాసం అనే కొత్త కార్యక్రమాన్ని చేపట్టాం. దీన్ని నిమ్మకూరులో ప్రారంభించాం. నాడు జన్మభూమి స్ఫూర్తితో అరకును దత్తత తీసుకున్నా. జన్మభూమి స్ఫూర్తితో గిరిజన ప్రాంతంలో ఉన్నతస్థాయిలో ఉన్నవాళ్లు పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలి. ప్రతి ఒక్క కుటుంబాన్నీ పైకి తీసుకురావడం నా బాధ్యత. పేదరికం లేని కుటుంబాన్ని చూడటమే లక్ష్యం. ప్రతి కుటుంబాన్ని ఎందుకు లక్షాధికారిగా చేయలేమో సవాలుగా తీసుకుంటాం. అందుకు విద్యపై ఎక్కువ ధ్యాసపెట్టాలి. గిరిజనులకు విద్యలో ప్రాధాన్యత ఇస్తే మరింత అభివృద్ధి చెందుతారు. వాణిజ్య పంటలు వేస్తే గిట్టుబాటు ధరలు ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## జగనే పెత్తందారుడు

కులం, మతం, ప్రాంతం తిండి పెట్టదు..మంచి పరిపాలన అందిస్తే పేదరికం పోతుంది. కులాలు, మతాల పేరిట మోసపోయే గిరిజనులు దీన్ని బలంగా నమ్మాలి. మిమ్మల్ని మోసం చేసేందుకు సీఎం మళ్లీ కొత్త వేషంలో వస్తాడు. నేను పెత్తందారుడుని అంటూ జగన్ కొత్తపదం పలుకుతున్నారు. 40 ఏళ్లుగా ఎన్టీఆర్, నేను మంచి పాలన అందించాలనే చూశాం. కానీ జగన్ రాజకీయాన్ని వ్యాపారంగా చేసుకొని పెద్ద ఎత్తున దోచేశారు. దేశంలో ఉన్న అందరి ముఖ్యమంత్రుల కంటే ధనికుడు ఈ జగన్. అందరి సీఎంల దగ్గరున్న సంపద కంటే జగన్ దగ్గరున్నదే ఎక్కువ. రూ.500 కోట్ల ఆస్తి కలిగిన ధనిక ముఖ్యమంత్రి ఈ పెత్తందారుడు. ఎవరైనా జగన్ కు వ్యతిరేకంగా మాట్లాడినా, రాసినా, తప్పుని చెప్పినా పెత్తందారులంటాడు. ఈ అరాచక పాలన పోవాలి. జగన్ ఇంత డబ్బు ఎలా సంపాదించాడో వైసీపీ నాయకులు జగన్ నిలదీయాలని చంద్రబాబు చెప్పారు.

## జగన్ ఇంటికి వెళ్లడం ఖాయం

జగన్ ఒక వైపు దోచుకుంటూ ఎమ్మెల్యే, ఎంపీలను బలిపశువులను చేస్తున్నాడు. అందుకే 90 మంది ఓడిపోతారని నిర్ణయానికి వచ్చి మార్చేస్తున్నారు. 175 మందిని మార్చినా జగన్ ఇంటి వెళ్లడం ఖాయం. అరకు ఎమ్మెల్యే పాల్గుణ మైనింగ్ దోచేస్తున్నాడు. ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా నియోజకవర్గాలకు వచ్చే నిధుల్లో పర్సంటేజ్ లు తీసుకుంటున్నారు. 100 ఎకరాల క్వారీని బంధువులకు అప్పగించారు. పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు ఇళ్ల పట్టాల్లో అవినీతికి పాల్పడ్డాడు. మద్యం షాపుల్లో ఉద్యోగం కావాలన్నా లంచం కావాల్సిందే. సాలూరులో మంత్రి పీడిక రాజన్నదొర నియోజకవర్గాన్ని పీడిస్తున్నాడు. లెక్కలేనన్ని ఆస్తుల్ని కూడగట్టారు. టీడీపీ అధికారంలో ఉండుంటే గిరిజన విశ్వవిద్యాలయం ఈ పాటికి పూర్తి అయ్యి ఉండేది. రాయవాడ రిజర్వాయర్ లో అధునీకరణ పేరుతో పుష్పశ్రీవాణి దోచుకున్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ అనంతబాబుకు బినామీ. ఎస్సీ యువకుడు సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలవరీ చేస్తే ఊరేగింపులు చేశారు. పాలకొండ ఎమ్మెల్యే.. అనకొండలా మింగేస్తున్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.3 కోట్ల ప్రభుత్వ సొమ్ము ఖర్చు పెట్టారని చంద్రబాబు విమర్శించారు.

## ప్రతి ఇంటికీ సురక్షిత నీరు

టీడీపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక గ్రిడ్ ద్వారా ఇంటింటికీ సురక్షిత నీటిని అందిస్తాం. అరకు కేంద్రంగా టూరిజాన్ని ప్రమోట్ చేసి ఉపాధికి కల్పిస్తాం. పోలవరం ముంపు బాధితులను ఆదుకుంటాం. ఈ ఏజెన్సీలో ప్రతి గిరిజనుణ్ని పైకి తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం. అంగన్వాడీలు 40 రోజులుగా ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోలేదు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తాం. అరకులో వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయదుందుభి మోగించాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## గిరిజనుల ద్రోహి జగన్

యువత నిర్వీర్యం అయిపోతోంది. యువతను ప్రోత్సహిస్తే ప్రపంచాన్ని జయిస్తారు. సాంకేతికను సక్రమంగా వినియోగించుకుంటే ఏదైనా చేయవచ్చు. ఈ ప్రభుత్వం గిరిజన వ్యతిరేక, పొట్టగొట్టే ప్రభుత్వం. మీరు జగన్‌ని నమ్మితే నమ్మించి గొంతు కోసి మోసం చేశారు. ఈ ప్రభుత్వం లో గిరిజనులకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఒకప్పుడు గిరిజనులలో ఒక చైతన్యం తీసుకురావలని 'చైతన్యం' అనే పేరు పెట్టి గిరిజనుల సంక్షేమనికి నాంది పలికిన పార్టీ టీడీపీ. గిరిజనుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజనుల్లోనే ఉపాధ్యాయ నియామకాలను ఎన్టీఆర్ చేశారు. ఉపాధ్యాయులుగా గిరిజనులనే నియమించాలన్న ఉద్దేశ్యంతో 2003లో జీవో నెం.3 తీసుకువచ్చా..కానీ జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. ఇది గిరిజనులకు అన్యాయం కాదా? గిరిజనుల పొట్టకొట్టడం కాదా? ఐదేళ్లవుతున్నా జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. సామాజిక న్యాయమని అంబేద్కర్ విగ్రహం పెట్టి..సామాజిక న్యాయం చేస్తున్నానని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నాడు. సామాజిక న్యాయం చేస్తున్నప్పుడు జీవో నెం.3 ఎందుకు రద్దు చేశావో చెప్పాలని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎంతటి నియంతైనా ప్రజాభీష్టానికి తలొగ్గాల్సిందే

మొదటి పేజీ తరువాయి..

దిగుతున్నాడు. ప్రభుత్వ అనాలోచిత, మొండివైఖరి కారణంగా ఇప్పటికే ఇద్దరు అంగన్వాడీ చెల్లెమ్మల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. అంగన్వాడీలపై జగన్ ప్రయోగించిన ఎస్మా ఆయన పాలిట భస్మాసుర హస్తంగా మారబోతోంది.

ఎంతటి నియంత అయినా ప్రజాభీష్టానికి తలొగ్గక తప్పదన్న చారిత్రక సత్యాన్ని గుర్తించలేని జగన్... మరో 3 నెలల్లో ఇంటికి వెళ్లడం ఖాయం. ఎన్ని ఇబ్బందులు పెట్టినా బెదిరిపోకుండా న్యాయమైన డిమాండ్ల సాధనకు 40రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. టీడీపీ-జనసేన నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఎన్ఆర్ఐ టీడీపీ యూరోప్ ఆధ్వర్యంలో పూతలపట్టులో అన్న క్యాంటీన్ ఏర్పాటు



పూతలపట్టు, చైతన్యరథం: శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి ను పురస్కరించుకొని టీడీపీ యూరోప్ తరపున పూట్ల శ్యాం సుందర్రావు (యూకే - లండన్) ఆధ్వర్యంలో పూతలపట్టు నియోజకవర్గం లో అన్న కాంటీన్ ఏర్పాటు చేశారు. ఎన్నారై టీడీపీ యూరోప్ ప్రవాసాంధ్రులు సామాజిక కార్యక్రమాల్లో దూసుకు పోతున్నారు. గతంలో తిత్లీ తుఫాన్‌లోనూ, అలాగే ఉక్రెయిన్‌లో బాధితులకి సహాయం చెయ్యడంలో కూడా ముందుండి పార్టీ ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. విదేశాలకి వచ్చిన స్టూడెంట్స్‌కి తమ పరిధి మేరకు సహాయం చేయడం, అలానే మంచి ఉద్యోగాలు ఇప్పించటంలో యూరప్‌లో మొదటి నుంచి బాగా పని చేశారు. ఆంధ్రాలో తెలుగుదేశం కార్యకర్తలకి సోషల్ మీడియా ట్రైనింగ్, ఇతర ట్రైనింగ్స్ ఇచ్చేలా ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో స్ట్రాటజీతో ముందుకు వెళుతున్నారు. తెలుగుదేశం వస్తేనే యువతకి భవిత లేకపోతే మరో 30 ఏళ్ళు వెనక్కి పోతారు అని ప్రచారం చేస్తూ తమ వంతుగా అక్కడ పార్టీకి ఉపయోగపడే విధంగా ముందుకు కొనసాగుతున్నారు, కార్యకర్తల మీద దాడులు జరిగితే అండగా ఉండి న్యాయ సహాయం చేశారు. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్నీ ఇక్కడ చేస్తున్నారు. ఇదే బాటలో కొన్ని నియోజకవర్గాలని వీరు ఎంచుకుని ఒక ప్రణాళిక ద్వారా సేవా కార్యక్రమాలు అమలు పరుస్తున్నారు. పూతలపట్టు నియోజకవర్గం లో క్రికెట్ లీగ్ నిర్వహించడం, గత నెల లో గుంటూరు జిల్లా లో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకి ఆర్థిక సహాయం చేయడం, ప్రియతమ నేత నారా లోకేష్ తో యువగళం లో పాలుపంచుకోవడం.. ఇలా చెప్పుకుంటూ పోతే స్వదేశం లో ఉన్న టీడీపీ వారి కి సమానంగా సేవా కార్యక్రమాల్లో పోటీ పడటం చూసి అధినేత చంద్రబాబు నాయుడు కూడా అనేక సందర్భాల్లో ప్రశంసలు కురిపించారు. యూరోప్ లో వివిధ దేశాలు అయినా ఐర్లాండ్, నెథర్లాండ్స్,యూకే, స్విట్జర్లాండ్ , బెల్జియం, మాల్టా, ఇటలీ, డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, పోలాండ్, హంగేరి, సైప్రస్ తదితర దేశాల ప్రవాసాంధ్రులతో సమన్వయము చేసుకుంటూ చంద్రబాబు స్ఫూర్తి, లోకేష్ నాయకత్వంతో జన్మభూమి కోసం పాటుపడతామని కిశోర్ బాబు చలసాని తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలానే సేవాకార్యక్రమాలు కొనసాగిస్తూ పార్టీ ను అధికారం లోకి తీసుకు రావడం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తాం అని డా. కిషోర్ బాబు చలసాని, అమర్నాథ్ పొట్లూరి, వివేక్ కరియవుల, కృష్ణ ప్రసాద్ కాట్రగడ్డ, ప్రముఖ్ గోగినేని, చందు కాట్రగడ్డ ,విజయ్ అడుసుమల్లి, పూట్లా శ్యామ్ సుందర్ రావు, వెంకటపతి తరిగొప్పుల, శివబాబు వేములపల్లి, డా.హరిప్రసాద్ కుత్తంబాకం, స్వాతి రెడ్డి, శ్రీనివాస్ గోగినేని, విజయ్ కృష్ణ చందోలు, జితేష్ గోడి, కృష్ణ వల్లూరి, ప్రవీణ్ ఉన్నం, ప్రవీణ్ వెలువోలు, కొండయ్య కావూరి, శివ కృష్ణ, సుమంత్ పదాల, రామకృష్ణ, సతీష్ ముళ్ళపూడి, సాయి వెంకట్ మౌర్య, ఇతర యూరోప్ టీడీపీ అనుబంధ సభ్యులు తెలియచేసారు.



### మతిచెలించి చంద్రబాబుపై విమర్శలు

# మంత్రి కాకాణిపై మండిపడ్డ సోమిరెడ్డి

**రా...కదలిరా సభలతో వైకాపా నాయకులకు పిచ్చెక్కుతోంది**

**చంద్రబాబు కేసులపై కోర్టులో పత్రాల దొంగ మాట్లాడటం విడ్డూరం**

**వ్యవసాయ రంగంపై బహిరంగ చర్చకు సిద్ధం**

అమరావతి: చంద్రబాబు నాయుడి రా..కదలిరా సభలతో వైకాపా నాయకులకు మతి చెలించిందని...అందుకే మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబుపై కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన విమర్శలను తిప్పికొడుతూ సోమిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. కోర్టులో పత్రాలు దొంగతనం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడి కేసులు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. చట్టానికి దొరికిపోతామని కోర్టు నుంచి ఆధారాలను మాయం చేసిన వ్యక్తి కాకాణి. కోర్టులో పత్రాల దొంగతనంపై సీబీఐ విచారణ జరిపించాలని నాడు తెలుగుదేశం డిమాండ్ చేస్తే ఉలుకు-పలుకు లేని కాకాణి నేడు సీబీఐ విచారణకు పిలవడం దొంగే..దొంగా, దొంగా అన్నట్లు ఉందని సోమిరెడ్డి దుయ్యబట్టారు.



**సంక్షోభంలో వ్యవసాయం**

వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టిన వ్యక్తి జగన్ రెడ్డి. ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి కోసం రైతు భరోసా కింద ఏడాదికి రూ.13,500 ఇస్తామని హామీ ఇచ్చి.. రూ.7,500లకే పరిమితం చేశారు. ఏడాదికి రూ.6 వేలు చొప్పున 5 ఏళ్లలో రైతుకు రూ.30వేలు ఎగనామం పెట్టారు. కౌలు రైతులు 15.36 లక్షల మంది ఉండగా.. లక్ష మందికి కుదించారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు కూడా కులాలను అంటగట్టిన వ్యక్తి జగన్ రెడ్డి. బీమా ప్రీమియం మొత్తాన్ని తామే చెల్లిస్తామంటూ ఉచిత పంటల బీమా పథకాన్ని నీరు గార్చారు. బీమా ప్రీమియం కట్టకుండానే కట్టినట్లు అసెంబ్లీలో అబద్ధమాడారు. చంద్రబాబు నిలదీసిన తర్వాత రాత్రికిరాత్రి జీవో విడుదల చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపుల్లో మోసం చేశారు. జగన్ పాలనలో సంభవించిన తుఫాన్ల ధాటికి 60 లక్షల ఎకరాలకు పైగా పంటలు దెబ్బతింటే అంకెల గారడీ చేస్తూ అరకొర సాయం చేశారు. సున్నా వడ్డీకి అడ్డగోలు నిబంధనలతో లబ్ధిదారుల సంఖ్య కుదించారు. ఇప్పుడు అది కూడా ఇవ్వడం లేదు. లక్ష లోపు రుణానికే సున్నావడ్డీ పరిమితం చేశారని సోమిరెడ్డి విమర్శించారు.

**కాకాణి బహిరంగ చర్చకు రావాలి**

రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉంది. జగన్ పాలనలో ఇప్పటి వరకు 4 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.7 లక్షల పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. దేశంలోనే ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని కేంద్రం వెల్లడించింది. ప్రతి రైతు కుటుంబంపై రూ.2.45 లక్షల అప్పు ఉంది. వ్యవసాయాన్ని ఇంతటి సంక్షోభంలోకి నెట్టి వ్యవసాయ రంగాన్ని ఉద్ధరించినట్లు కాకాణి మాట్లాడుతున్నారు. కాకాణికి రైతులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బహిరంగ చర్చకు రావాలి. వ్యవసాయ రంగానికి జగన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త** "పెత్తందారీ పోకడలూ అంటరానితనమే... పేదకులాలు ఎప్పటికీ తమ పనివారుగా, సేవకులుగానే ఉండాలట"

**నిప్పులాంటి నిజం**



- తాడేపల్లి ప్యాలెస్ ప్రక్కన పేదలు ఉండరాదని వందలాది ఇళ్ళను ధ్వంసం చేసి.. కూల్చి వారిని ఊరికి దూరంగా తరిమేసి అంటరానితనం పాటించింది మీరు కాదా? జగన్ రెడ్డి గారు.
- దళితులు వారి కాలనీకే పరిమితం చేయడం కోం ఊళ్ళోకి మారి నివాసం ఉంటే విద్యుత్ రాయితీ రద్దు చేసి అంటరానితం ప్రోత్సహిస్తున్నది మీరు కాదా?
- పెద్ద జీతాలు పొంది సొంత కాళ్లపై నిలబడే లక్షా 40 వేల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా వాలంటీర్లకు రూ.5 వేల జీతంతో వారిని ఎప్పటికీ తమ పనివారుగా, సేవకులుగా దిగజార్చింది మీరు కాదా జగన్ రెడ్డి గారు?
- 14 లక్షల అసైన్ మెంట్ భూముల్ని స్వాహా చేస్తూ పేదల్ని నిరుపేదలుగా మారుస్తున్నది మీరు కాదా?
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సొంత కాళ్లపై నిలబడేందుకు ఉపయోగపడే సబ్ ప్లాన్ నిధులు రూ.1.14 లక్షల కోట్లు దారి మళ్ళించి పేదల్ని మీపై ఆధారపడే బిక్షగాళ్ళుగా, ఓటు యంత్రాలుగా మారుస్తున్నది మీరు కాదా?
- విదేశీ విద్యకు కఠిన నిబంధనలు పెట్టి పేదల బిడ్డలు పెద్ద జీతాలు పొందే అవకాశాల్ని నాశనం చేసింది మీరు కాదా?
- బెస్ట్ అవైలబుల్ స్కూళ్ళు రద్దు చేసింది మీరు కాదా? పేదల బిడ్డలకు నాణ్యమైన విద్యావకాశాల్ని తుంచేసింది మీరు కాదా?
- పేదల బిడ్డలకు నాణ్యమైన విద్య అందించే ఎయిడెడ్ విద్యా సంస్థల్ని నాశనం చేసింది మీరు కాదా?
- వైద్య విద్యలో దాదాపు 500 ఎం.బి.బి.ఎస్ సీట్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కకుండా ఒపెన్ క్యాటగిరికి మార్చి అమ్ముకొంటున్నది మీరు కాదా? జగన్ రెడ్డి గారు
- పేదలు ఎప్పటికీ పేద వారుగానే ఉండాలని వాలంటీర్లుగా, చేపలు, మటన్ కొట్టుల్లో, బ్రాంది షాపులకే పరిమితం చేసింది మీరు కాదా?
- కాంట్రాక్ట్ వర్కర్స్, అంగన్వాడీలను మోసం చేసి వారిని పేదలుగానే ఉండాలని కోరుకొంటున్నది మీరే.
- జగన్ రెడ్డి తన అవలక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం మీ నైజం కాదా? దొంగే దొంగ దొంగ అని అరచినట్లుగా లేదా?





# అరకు రా...కదలిరా బహిరంగ సభ దృశ్యాలు

























# పోటెత్తిన మండపేట





































# దళితులపై జగన్‌ది కపట ప్రేమ: వర్ల

అంబేద్కర్ ఆశయాలన్నా, రాజ్యాంగమన్నా జగన్‌కు చిత్తశుద్ధి, గౌరవం లేవు ■ ఆ మహనీయుడి పేరు తీసేసి తన పేరు పెట్టుకునేంత గొప్పవాడా జగన్
దళితుల పట్ల చేసిన పాపాలన్నీ విగ్రహం ఏర్పాటుతో పోతాయా ■ భారీ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు రాజకీయ లబ్ధి కోసమే

## కోడికత్తి కేసులో అసలు ముద్దాయి జగనే



అమరావతి: సీఎం జగన్‌కి అంబేద్కర్ ఆశయాలన్నా, రాజ్యాంగమన్నా చిత్తశుద్ధి, గౌరవం ఏ కోశానా లేవని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రూ.404 కోట్ల ఖర్చుతో విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేసింది రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం తప్ప అంబేద్కర్ పట్ల చిత్తశుద్ధితో కాదన్నారు. చంద్రబాబు పెట్టిన అంబేద్కర్ విదేశీవిద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి, జగన్ పేరు పెట్టినప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా దళితుల మనసు గాయపడింది. నేర చరిత్ర కలిగిన జగన్ ఆర్థిక నేరగాడిగా పేరు ప్రఖ్యాతులు పొందారు. జగన్ ఏం చదివారో, ఎంతవరకు చదివారో ఎవరికీ తెలియదు. అంబేద్కర్ అంతటి మహనీయుడు, మేధావి, విద్యావేత్త పేరు తీసి జగన్ పేరు పెట్టవచ్చా? జగన్ కు అంబేద్కర్ పై అభిమానం, గౌరవం రెండూ లేవు. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఏనాడైనా జగన్ పాటించాడా? దళిత మంత్రులు, ఉప ముఖ్య మంత్రులను, ఎమ్మెల్యేలను జగ్ అవమానపరిచాడు? 188 మంది దళితులను పొట్టన పెట్టుకున్నాడు. డాక్టర్ సుధాకర్‌తో సహా ఎంతోమంది దళితులను హింసించి చంపారు. 28 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు ఇతర పన ులకు వినియోగించి దళితులకు అన్యాయం చేశాడు. ఈ పాపాలన్నీ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో పోతాయా? కోడికత్తి శీను కేసులో నిశితంగా దర్యాప్తు చేస్తే అందులో ప్రథమ ముద్దాయి జగన్ రెడ్డే అని తేలుతాడు. రాజకీయ లబ్ధి కోసం జగన్, ఆయన పార్టీ వారు పన్నిన హత్యా యత్నం కుట్రలో అసలు సూత్రధారులు జగన్ అండ్ కో, పాత్రధారి కోడికత్తి శీను మాత్రమేనని వర్ల చెప్పారు.

### వరాలిచ్చి ఆ వరాల్ని గాలిలో కలిపే వ్యక్తి జగన్

జగన్ మాట వేరు, చేసే పని వేరుగా ఉంటుంది. ఎన్నో వరాలిస్తాడు, చివరకు ఆ వరాలన్నీ గాలిలో కలిపేస్తాడు. దళితులకు వరాలిస్తాడేగానీ ఆ వరాలు నెరవేరవు. దళితులను అగ్ర పీఠాన కూర్చో బెడతానంటాడు. అందుకు విరుద్ధంగా అధో పాతాళానికి తొక్కేస్తాడు. దళితులపై ప్రేమ జగన్ మాటల్లో కాదు చేతల్లో చూపాలి. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అని దీర్ఘాలు తీసి మరీ చెబుతాడు. కాని వారిని తక్కువ చేసి చూస్తాడని వర్ల తప్పుబట్టారు.

### దళితులకు మేనమామనని చెప్పి మోసం చేశాడు

తాను దళితుల మేనమామను అని జగన్ చెప్పడంతో ఆ భ్రమతో దళితులు మోసపోయారు. జగన్ మాయ మాటలు చెప్పి మోసం చేశారు. 2019 ఎన్నికల్లో జగన్ ని నమ్మారు. దళిత ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాడు. తరువాత దళిత వర్గాల్ని ఈస డించు కుంటు న్నాడని వర్ల దుయ్యబట్టారు.

### ఐదున్నరేళ్లలో దళితులపై 6వేల దాడులు

జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాదాపు 6వేల దాడులు జరిగాయి. రికార్డులో కూడా నమోదయ్యాయి. 188 మంది దళితులు హత్యకు గురయ్యారు. జగన్ పాలనలో వారానికి నలుగురు దళితులు హత్యకు గురవుతున్నారు. వారానికి ఆరుగురు దళితులపై హత్యా యత్నం జరుగుతోంది. వారానికి ముగ్గురు దళిత మహిళలపై అత్యాచారాలు జరుగు తున్నాయి. దళితులకు జగన్ పాలనలో రక్షణ లేదు. దళిత మహిళలు ధైర్యంగా తిరిగే స్వేచ్ఛ లేదు. విజయ వాడలో డాక్టర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తే 188 మంది దళితులను చంపిన పాపాలు పోతాయా అని వర్ల ప్రశ్నించారు.

### మాస్క్ అడిగాడని డాక్టర్ సుధాకర్ ను చంపేశారు

డాక్టర్ సుధాకర్ మాస్కులు అడిగితే చంపేశారు. వరప్రసాద్ కి శిరోముండనం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటే ఓ దళితుడిని చంపేశారు. మద్యం ధరలపై ప్రశ్నించిన దళిత యువకుడు ఓం ప్రకాశ్ శవమయ్యాడు, డాక్టర్ అచ్చెన్నను కూడా పొట్టన పెట్టుకున్నారు. కంచికచర్లలో ఒక దళిత యువకుడిని వైసీపీ నాయకులు కారులో తీసుకెళ్లి హింసించారు. ఆ దళితుడు దాహం వేస్తోంది నీరు ఇవ్వమంటే చుట్టూ మీవారు నిలబడి నోటిలో మూత్ర విసర్జన చేశారు. కడప జిల్లా పులివెందులకు చెందిన దళిత మహిళ నాగమ్మ పశువులు మేపడానికి వెళ్లినపుడు ఇద్దరు వైసీపీ సానుభూతిపరులు చంపేస్తే, శవాన్ని చూడడానికి కూడా వెళ్లలేదు. చూడటానికి టీడీపీ నాయకులు వెళితే వారిపై కేసులు పెట్టారు. ఆ పాపాలు ఊరికే పోవని వర్ల అన్నారు.

### దళిత రైతులకు బేడీలు వేయించారు

అమరావతిలో ఎన్నికలకు ముందు నా దళిత రైతులు అని మాట్లాడి చివరకు వారిపైనే కక్ష సాధింపు చర్యలు చేపట్టారు. దళిత రైతుల చేతులకు బేడీలు వేశారు. మీ మాయమాటలు నమ్మే స్థితిలో జనం లేరు. జగన్ రాజకీయ కుట్రలు అందరికీ తెలుసు. డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం దళిత ఓట్లు పొందడానికి పన్నిన రాజకీయ కుట్ర అని ప్రజలు గ్రహించారు. ఇప్పటికైనా దళితులు చైతన్యవంతులవ్వాలి. అంబేద్కర్ విగ్రహం ఏర్లాటు సందర్భంగా వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫంక్షన్లో దళిత మంత్రి, వేమూరి ఎమ్మెల్యే నాగార్జున పేరు ఎవరూ చెప్పలేదు. మరో దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ పేరు ఎవరూ చెప్పలేదు. లైట్ల వెలుగులో జగన్ ముఖం వెలుగుతోందే తప్ప దళిత మంత్రులు, నేతల ముఖాన నెత్తురు చుక్క లేదని వర్ల విమర్శించారు.

### భూమి కొనుగోలు పథకం ఏమైంది

చంద్రబాబునాయుడు భూమి కొనుగోలు పథకం పెట్టి అనేకమంది దళిత పేదలకు భూములిచ్చి ఆదుకున్నారు. జగన్ ఒక్క ఎకరం ఇవ్వలేదు, ఈ విషయం వైసీపీ నాయకుడు జూపూడి ద్వారా తెలుసుకోవచ్చు? జగన్ ముఖ్యమంత్రిగా ఒక్క ఎకరం ఎవరికైనా పంచారా? పంచలేదు. జూపూడి ఈ విషయం చెప్పకపోతే ఆత్మవంచన చేసుకున్నట్లే. జగన్ వేసే ప్రతి అడుగు రాజకీయ లబ్ధి కోసమే. మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్‌లు పెట్టి కూర్చోవడానికి కుర్చీ లేకుండా చేశారు. రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు ఈ కార్పొరేషన్‌ల్లో ఒక్క రూపాయి లేదు. దళితులకు మీరు ఒక్క ఇన్నోవా కారైనా ఇచ్చారా? చంద్రబాబు ఎందరికి ఇచ్చారో జూపూడిని అడగాలి. చంద్రబాబు 7 వేల కార్లు ఇచ్చారు. మీరెంతమందిని వాళ్ల కాళ్లమీద వాళ్లను నిలబడేలా చేశారు? ఈ పాపాలన్నీ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వేస్తే పోతాయా అని వర్ల ప్రశ్నించారు.

### 28 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్

దళిత వర్గాల అభివృద్ధికి చంద్రబాబు పెట్టిన 28 సంక్షేమ పథకాలను జగన్ అధికారం చేపట్టిన మొదటి రోజే తీసి పడేశాడు. దళితులకు సంక్షేమం అక్కర్లేదు అన్నాడు. ఏ చిత్తం శివుడిపై భక్తి చెప్పులపై అన్న చందాన జగన్ తీరు ఉందని వర్ల అన్నారు.

### కోడికత్తి కేసు జగన్ కుట్రే

కోడికత్తి శ్రీనుది పెద్ద కుట్ర. కోడికత్తితో పొడిపించుకోవడంలో సూత్రధారుడు జగన్. ఆయన పార్టీ నాయకులు పన్నిన కుట్రలో కోడికత్తి శీను బలయ్యాడు. ఆ జనుపల్లి శ్రీనివాస్ అలియాస్ కోడికత్తి శీనుకు జగన్ మీద ఉన్న ప్రేమ, అభిమానాన్ని ఆసరాగా చేసుకొని జగన్ లబ్ధి పొందాడు. కోడికత్తితో గుచ్చించు కొని రాజకీయ లబ్ధి పొంది ముఖ్యమంత్రి అయ్యాడు. మీ కుట్రలో కోడికత్తి శీను బలిపశు వయ్యాడు. ఇంకా జైల్లోనే ఉన్నాడు. ఈ విషయంలో జగన్ సమాధానం చెప్పడు, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దర్యాప్తు సరిగా చేయలేదు. ఇది జగన్ పన్నిన కుట్ర. అధికారంలోకి రావడం కోసం జగన్ ఆడిన డ్రామా ఇది. ఈ విషయంలో లోతుగా దర్యాప్తు చేస్తే జగనే ముద్దాయి అవుతాడు. వారి పార్టీ నాయకులు పన్నిన పన్నాగమే ఇది. కోడికత్తి శీను కేసును న్యాయస్థానాలు ఎందుకు తేల్చడంలేదు. ఐదేళ్లుగా చిన్నకేసుపై శ్రీను శిక్ష అనుభవిస్తున్నాడు. అర సెంటిమీటర్ గాయం చేసినదానికి ఇంతపెద్ద శిక్షా? అరసెంటిమీటర్ గాయానికి వైద్య నిపుణులు 9 కుట్లు ఎలా వేశారు. వైజాగ్ ఆసుపత్రి లో వైద్యం చేయించుకొని ఉంటే జగన్ కుట్ర బయట పడేది. హత్యా ప్రయత్నం కేసే ఉండేది కాదు. అక్కడి పోలీసు స్టేషన్ కు వెళ్లమంటే నిరాకరించాడు. ఇందులో జగన్ కుట్రను బయటికి తీయాలి. మా దళిత బిడ్డ నిరాహార దీక్ష చేస్తున్నాడు. ఈ దీక్షకు టీడీపీ పూర్తి మద్దతు పలుకుతోంది. ఐదేళ్లుగా హత్యాయత్నం కేసులో రిమాండ్ ఖైదీగా కోడికత్తి శీనును ఎలా ఉంచారో ఎన్‌ఐఏ సమాధానం చెప్పాలి. కోడికత్తి దాడి కేసులో సీఎం జగన్ కోర్టుకు హాజరై తన కుట్రలో బలిపశువైన శ్రీనుకు న్యాయం చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

---

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్లు..

# పాత్రధారులు, సూత్రధారులనూ శిక్షించండి

## కేంద్ర ఎన్నికల సంఘానికి వర్ల రామయ్య లేఖ

అమరావతి: ఏపీలో నకిలీ ఓట్ల అంశం మరింత వేడెక్కుతోంది. 2021 తిరుపతి ఎంపీ ఎన్నికల్లో నకిలీ ఓట్లు ఉన్నాయని తేలడంతో అప్పట్లో ఆర్‌ఓగా ఉండి, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా ఉన్న గిరీశాను సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం దొంగ ఓట్ల అంశం రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా దొంగ ఓట్లకు కారకులైన అధికారులతో పాటు, కుట్రకు సూత్రధారులైన అధికార పార్టీ నేతలపై కూడా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. దీంతోపాటు 2023 మార్చిలో జరిగిన మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అక్ర మాలపై కూడా ప్రస్తావించారు. గత ఏడాది జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి బోగస్ ఓట్లు నమోదు చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కు వర్ల రామయ్య లేఖ రాశారు. 2023 మార్చిలో జరిగిన మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై లేఖలో ఫిర్యాదు చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారుల సహకారంతో అధికారపార్టీ నాయకులు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. గ్రాడ్యుయేట్లు కానివారిని సైతం గ్రాడ్యుయేట్లుగా ఓటు హక్కు కల్పించి బోగస్ ఓట్లు వేసు కున్నారు. కానీ, అక్రమాలకు పాల్పడిన అధికారపార్టీ నేతలపై గానీ, అధికారులపై గానీ నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గ్రాడ్యుయేట్ ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదుతో చేయ టంతో పాటు, ప్రతి ఫిర్యాదుతోనూ ఆధారాలను సైతం ఎలక్షన్ కమిషన్‌కు పంపించాము.

ఓ ఫిర్యాదుపై మాత్రం ఐపీసీ సెక్షన్ 171 డి, రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ - 1950 ప్రకారం ఇద్దరు తిరుపతి మునిసిపల్ కార్పొరేటర్లపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కానీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దొంగ సర్టిఫికెట్లతో గ్రాడ్యుయేట్లుగా సర్టిపై చేసి ఓటు హక్కు కల్పించిన ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓలుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గ్రాడ్యుయేట్లు కాని ఎంతమంది ఆ ఎన్నికల్లో ఓటు హక్కు పొందారన్న సమా చారం ఇవ్వాలని పదేపదే అడుగుతున్నా నేటికీ ఇవ్వలేదు. అధికార పార్టీ నాయ కులతో కుమ్మక్కై బోగస్ ఓట్లు నమోదు చేసి ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులపై చర్యలు తీసు కోవాలని మరోసారి కోరుతున్నాం. ఇట ీవల సస్పెన్షన్‌కు గురైన గిరీషాతో పాటు తిరుపతి ఉప ఎన్నికల్లో అనేకమంది అధికారులు, అధికార పార్టీ నేతలు ఎన్ని కల అక్రమాలకు పాల్పడ్డారు. వారి పైనా చర్యలు తీసుకోవాలి. గ్రాడ్యు యేట్ ఎమ్మె ల్సీ ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లోనూ అక్రమాలకు సూత్ర ధారులలైన నాయ కులు, అధికారపార్టీ అక్రమాలకు సహ కరించిన అధికారులందరిపైనా చర్యలు తీసు కోవాలని వర్ల రామయ్య కోరారు.

---

# ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎర్రచందనం స్మగ్లర్లా

## మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి విమర్శ



చిత్తూరు, జనవరి 20: అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత సీఎం జగన్ మోహన్ రెడ్డికి లేదని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి అమ ర్నాథరెడ్డి విమర్శించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లా డుతూ.. రాజకీయ ప్రయోజనం కోసం అంబేద్కర్ విగ్రహ విష్కరణ కార్యక్రమాన్ని వాడుకోవడం బాధా కరమన్నారు. అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు పొలాల్లోకి, గ్రామాల్లోకి వస్తు న్నాయంటే వైసీపీ ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లింగ్‌ను పెంచి పోషించడమే కారణమని ఆరోపించారు.

వైసీపీ నాయకులకు, ప్రభుత్వానికి ఎర్ర చందనం ఆదాయ వనరుగా మారిందని మండి పడ్డారు. ఎర్రచందనం స్మగ్లర్లే ఎమ్మెల్యే అభ్యర్థులుగా రావడం బాధాకరమన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లకు వైసీపీ ఎక్కువగా టికెట్లు కేటాయించడం మరీ దారుణమన్నారు. జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ శాఖ మంత్రిగా ఉన్నా ప్రయోజనం ఏమిటని ఆగ్రహించారు. ప్రకృతి సంపదైన ఎర్ర చందనం, ఇసుక, మైనింగ్ వంటి అక్రమ సంపాదన డబ్బు లతో వైసీపీ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని విమర్శించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి ప్రభుత్వానికి ఓటెయ్యాలని కోరారు. దొంగ ఓట్లతో అసలైన ఓటర్ల హక్కులను హరిం చేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. స్థానిక సంస్థలు సహా అన్ని ఎన్నికల లోనూ వైసీపీ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. నిష్పక్షపాతంగా జరగని ఎన్నికలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి లోకసభ ఉప ఎన్నికల్లో దొంగ ఓట్ల ద్వారా గెలుపొందిన ఎంపీ గురుమూర్తి ఎన్నికను రద్దు చేయాలన్నారు.

చైతన్యరథం

# తరలిపోనున్న కంటైనర్ టెర్మినల్

## ఇక కృష్ణపట్నం పోర్టు నిర్వీర్యమే: సోమిరెడ్డి

నెల్లూరు: కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ మూతపడిపోనుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరులో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అది మూత పడితే రాష్ట్రానికి వచ్చే వెయ్యి కోట్ల ఆదాయం నిలిచిపోతుందన్నారు. కంటైనర్ టెర్మినల్ తరలిపోతే కృష్ణపట్నం పోర్టు నిర్వీర్య మవుతుందన్నారు. ఈ పోర్టు రావడానికి అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు ముఖ్య కారణమన్నారు. కంటైనర్ టెర్మినల్‌ను చడీచప్పుడు లేకుండా చెన్నై తరలించేందుకు అదానీ ఏర్పాట్లు చేసుకుంటున్నారన్నారు. కృష్ణ పట్నం కంటైనర్ టెర్మినల్ మూతపడితే దాదాపు పది వేల మంది ప్రత్యక్షంగా, పరో క్షంగా ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. భూములిచ్చిన రైతులు తీవ్రంగా నష్ట పోనున్నారన్నారు. ఇంత పెద్ద పోర్ట్ తరలి పోతుంటే సమీక్ష చేయించే ఆలోచన ముఖ్య మంత్రి జగన్‌కు లేదా అని విమ ర్శించారు. మంత్రికి, ముఖ్యమంత్రికి తెలియ కుండానే ఇంత జరుగతుందా అని ప్రశ్నిం చారు. ముఖ్యమంత్రి కన్నెర్ర చేస్తే తరలిస్తున్నారో, మంత్రి అరాచకం వలన వెళ్లిపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. చెన్నై, ముంబై, విశాఖ తరువాత ఆ స్థాయి కంటైనర్ టెర్మినల్ తరలిపోతోందని.. దీంతో పోర్ట్ ఆధారిత పరిశ్రమలు మూత పడ తాయని సోమిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

### ఉద్యమానికి సిద్ధం

రైతుల త్యాగంతో ఏర్పాటైన కృష్ణపట్నం పోర్టును కాపాడుకునేందుకు ఉద్యమానికి సిద్ధమవుతున్నామన్నారు. కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైనది. దేశంలో 12 ప్రధాన పోర్టులుంటే, వాటిలో టాప్ లో ఉన్న చెన్నై, విశాఖ, ముంబై పోర్టులతో ఈ టెర్మినల్ పోటీపడుతోంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ టెర్మినల్ జనవరి నెలాఖరుతో మూతపడిపోతుండటం దురదృష్టకరం. కృష్ణపట్నం పోర్టు కంపెనీ నుంచి అదానీ చేతుల్లోకి పోర్టు వచ్చిన తర్వాత ఇలాంటి పరిస్థితులు నెలకొనడం బాధాకరం. ఈ పోర్టు నుంచి కొలంబో, అమెరికా, షాంగై, సింగపూర్ లకు ఎగుమతులు జరుగుతుండగా, చైనా, మలేషియా, యూఏఈ, దుబాయ్, థాయ్ లాండ్ నుంచి దిగుమతులు జరుగుతున్నాయి. ప్రధానంగా బియ్యం, పొగాకు, గుంటూరు మిర్చి, పత్తి, క్వార్ట్జ్, రొయ్యల తదితర ఉత్పత్తుల ఎగుమతి ఇక్కడనుండి జరుగుతోంది. శ్రీసిటీలోని మోటారు పరిశ్రమలకు సంబంధించిన పరికరాలతో పాటు పేపర్ రోల్స్, వైట్ సిమెంట్, సోలార్ ప్యానెల్స్, ఫర్నీచర్, ఎల్ఈడీ లైట్లు, ఫర్నీచర్, ముడి పామాయిల్, కెమికల్స్ దిగుమతి అవుతున్నాయి. 2014-19 మధ్యకాలంలో ఏడాదికి 6 లక్షల కంటైనర్ల ఎగుమతులు, దిగుమతులు జరగ్గా, టర్నోవర్ రూ.9 లక్షల కోట్లు జరిగింది. స్టేట్ ట్యాక్స్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి రూ.1000 కోట్లు వరకు ఆదాయం లభించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2019-21 మధ్య కాలంలో కంటైనర్ల ఎగుమతులు, దిగుమతులు 4 లక్షల కంటైనర్లకు పడిపోయింది. టర్నోవర్ రూ.5 లక్షల కోట్లకు తగ్గింది. స్టేట్ ట్యాక్స్ రూపంలో రాష్ట్రానికి రావల్సిన పన్నులు ఏడాదికి రూ.500 కోట్లకు పడిపోయాయి. 2021-24 మధ్యకాలంలో అయితే పరిస్థితి మరీ దిగజారిపోయింది. ఏడాదికి కేవలం లక్ష కంటైనర్లు మాత్రమే ఎగుమతులు, దిగుమతులు జరగ్గా, టర్నోవర్ రూ.1.50 లక్షల కోట్లకు తగ్గిపోయింది. రాష్ట్రానికి రావల్సిన పన్నులు రూ.150 కోట్లకు పరిమితమయ్యాయి.

### భూములిచ్చిన రైతులకు మిగిలేది బూడిద

కృష్ణపట్నం పోర్టు ద్వారా జరగాల్సిన ఎగుమతులు, దిగుమతులను తమిళనాడులో అదానీకి చెందిన కాటుపల్లి, ఎన్నూరు పోర్టులకు మార్చేశారు. కంటైనర్ కార్గోను తమిళనాడుకు షిఫ్ట్ చేసి బొగ్గు, బూడిద తదితర కాలుష్యపూరిత డర్టీ కార్గోకు మాత్రమే కృష్ణపట్నం పోర్టును పరిమితం చేస్తున్నారు. 1996లో చంద్రబాబు నాయుడు సీఎంగా, నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మొదట కృష్ణపట్నం పోర్టుకు బీజం పడింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విశ్వేశ్వరరావుకు చెందిన నవయుగ కంపెనీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి పోర్టు ఏర్పడింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ పోర్టు అదానీ కంపెనీ చేతుల్లోకి వెళ్లింది. అప్పటి నుంచే పోర్టుకు గడ్డుకాలం మొదలైంది. ఏటా రాష్ట్రానికి రూ.900 కోట్ల నుంచి రూ.1000 కోట్ల వరకు వస్తున్న పన్నులు ఇప్పుడు రూ.150 కోట్లకు పడిపోయాయి. పోర్టు ఆధారంగా 10 వేల మంది జీవనోపాధి పొందుతున్నారు. వీళ్లందరి భవిష్యత్తు ఇప్పుడు గందరగోళంలో పడింది. కృష్ణపట్నంలో పోర్టు వస్తుందని వేల ఎకరాలను ఇచ్చి నిర్వాసితులుగా మారిన రైతులకు చివరికి బూడిద మిగిలిస్తున్నారని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

### 10 వేల మంది ఉపాధికి గండి

కంటైనర్ టెర్మినల్ తరలిపోతుండటంతో కస్టమ్స్ హౌస్ ఏజెంట్స్, కంటైనర్ ఫ్రైట్ స్టేషన్, లైనర్ ఏజెంట్స్, యార్డ్స్, ట్రాన్స్‌పోర్టర్స్, లేబర్ కాంట్రాక్టర్స్, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ, డ్రైవర్స్, ఆపరేటర్స్, డైలీ వేజ్ లేబర్ తదితర విభాగాల్లో 10 వేల మంది ఉపాధి కోల్పోబోతున్నారు. ప్రొవిజన్స్, కూరగాయలు, వస్త్రాలు, హోటళ్లు, అపార్టుమెంట్లు, బాడుగ ఇళ్లు తదితర వ్యాపారాలతో ఉపాధి పొందుతున్న స్థానికులు కూడా తీవ్రంగా నష్టపోబోతున్నారు. ఈ వ్యాపారాలన్నీ ఖాళీ అవబోతున్నాయి. ఇంత ఘోరమైన నష్టం రాష్ట్రానికి జరుగుతుంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏం చేస్తున్నారు. ఈ నష్టంపై కనీసం సమీక్ష చేసే తీరిక కూడా ఆయనకు లేకుండా పోయింది. అసలు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఎలా ఇస్తుంది. రాష్ట్రంలోని ఓడరేవుల విభాగం ఏం చేస్తోంది. సంబంధిత ఐఏఎస్ అధికారులు ఏం చేస్తున్నారు, పోర్టు అథారిటీ ఉందా.. లేదా. ఊళ్లకు ఊళ్లను వదిలేసిన ప్రజలకు, వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ద్రోహం చేస్తూ ఉపాధి అవకాశాలు తీసేయడంతో పాటు రాష్ట్రానికి ఏడాదికి రూ.1000 కోట్లు ఆదాయం పోతున్నా ముఖ్యమంత్రి స్పందించకపోవడం దుర్మార్గం. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఇంత నష్టం జరుగుతుంటే స్పందించడా. కేంద్ర ప్రభుత్వ అనుమతులతో అదానీ



చాపకింద నీరులా కంటైనర్ టెర్మినల్ ను తరలిస్తుంటే ఆపాల్సిన బాధ్యత వీరికి లేదా. ఇది ఆషామాషీ విషయం కాదు. రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి, సర్వేపల్లికి కాకాణి శాశ్వతం కాదు. కానీ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు శాశ్వతం. కృష్ణపట్నం పోర్టు ఉందని ఇప్పటివరకు గర్వపడిన జిల్లా వాసులు ఇప్పుడు డర్టీ కార్గో మిగిలిందని ఇళ్లలో కూర్చుని ఏడవాలా. పోర్టు ఆధారంగా నెల్లూరుకు గమేశా కంపెనీ వచ్చింది. ఇప్పటి వరకు విడి పరికరాలను కృష్ణపట్నం పోర్టు ద్వారా దిగుమతి చేసుకుంటున్న ఈ సంస్థ ఇకపై గుజరాత్ లోని ముద్రా పోర్టు లేక తమిళనాడు పోర్టులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రవాణా ఖర్చులు పెరిగిపోవడం, పరికరాల డామేజీ తదితర సమస్యలను ఎదుర్కోబోతున్నారు. ఇలా ఎన్నో కంపెనీలు సమస్యలను ఎదుర్కోబోతున్నాయి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు 6 వేల ఎకరాలతో రూపొందించిన కృష్ణపట్నం సెజ్ కూడా నిరుపయోగంగా మారనుంది. కంటైనర్ టెర్మినల్ తరలింపుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నోరు విప్పాలి. జరుగుతున్న భారీ నష్టంపై ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రభుత్వం వెంటనే కళ్లు తెరవాలి. కంటైనర్ టెర్మినల్‌ను ఇక్కడే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి. రైతులిచ్చిన భూముల్లో ఏర్పాటు చేసిన పోర్టును ఇష్టారాజ్యంగా తరలిస్తామంటే ఊరుకోం. పోర్టును కాపాడుకోవడానికి అఖిల పక్ష పార్టీలతో కలిసి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని

# జగన్ కుట్రకు దళిత యువకుడు బలి: బొండా

## దీక్ష చేస్తున్న కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడికి టీడీపీ నేతల సంఘీభావం

విజయవాడ: జగన్ ముఖ్యమంత్రి కావడం కోసం దళిత యువకుడు శ్రీనును బలి చేశాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమ ర్శించారు. కోడికత్తి శ్రీనుకు న్యాయం చేయాలంటూ అతడి తల్లి, సోదరుడు చేస్తున్న నిరాహార దీక్షలు శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు టీడీపీ నేతలు బొండా, పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు మద్దతు తెలిపారు. దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బొండా మాట్లాడుతూ కోడికత్తి శ్రీను విషయంలో జగన్ మానవత్వం లేకుండా వ్యవహ రిస్తున్నాడన్నారు. జగన్ కోర్టుకు వెళ్లి సాక్ష్యం చెప్పక పోవటంతో శ్రీను ఐదేళ్లుగా కనీసం బెయిల్ కూడా రాకుండా జైల్లోనే మగ్గు తున్నా డన్నారు. కోడికత్తి శ్రీను కుటుంబానికి అండగా నిలుస్తామని బోండా ఉమ హామీ ఇచ్చారు.

పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ.. కోడి కత్తితో గాయం చేశాడని శ్రీనును ఇబ్బంది పెడుతుంటే.. బాబాయ్‌పై గొడ్డలి వేటు వేయించిన సీఎం జగన్‌ను ఏం చేయాలని ప్రశ్నించారు. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదన్నారు. ఐదేళ్లయినా శ్రీను ఇంకా జైల్లో ఉండడం అన్యాయమన్నారు. శ్రీను బయటకు వచ్చి మాట్లాడితే వాస్తవాలు బయట పడతాయని జగన్ భయపడుతున్నారన్నారు. టీడీపీ మొత్తం సావిత్రమ్మకు అండగా ఉంటుందని పిల్లి మాణిక్యారావు అన్నారు.

### పెరుగుతున్న మద్దతు

కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడు చేస్తున్న దీక్షకు మద్దతు పెరుగుతోంది. దళిత, పౌర సంఘాలు,రాజకీయ పార్టీలు పెద్దఎత్తున సంఘీభావం తెలిపాయి. ముఖ్యమంత్రి జగన్ కోర్టుకు హాజరై కేసులో సాక్ష్యం చెప్పాలని నేతలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. మూడు రోజులుగా దీక్షలో ఉన్న కోడికత్తి శ్రీను తల్లి సావిత్రమ్మ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోంది. సావిత్రమ్మ ఆరోగ్యంపై కోడికత్తి శ్రీను కుటుంబసభ్యులు, దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

మరోవైపు కోడి కత్తి శ్రీను కుటుంబానికి మాజీ ఎంపీ హర్షకుమార్ సంఘీభావం తెలిపారు. రాజమండ్రి నుంచి రెండు బసుల్లో జనంతో వచ్చి హర్షకుమార్ మద్దతునిచ్చారు.

### శ్రీను కుటుంబంపై ఒత్తిడి...

కాగా.. విజయవాడలోని శ్రీరామ ఫంక్షన్ హాలులో కోడికత్తి శ్రీను కుటుంబసభ్యుల దీక్ష కొనసాగుతోంది. అయితే ఫంక్షన్ హాలు ఖాళీ చేయాలని కోడికత్తి శ్రీను తల్లి, సోదరుడిపై ఒత్తిడి వస్తోంది. దీక్షపై పోలీసులు దృష్టి సారించారు. శుక్రవారం రాత్రంతా దీక్షా ప్రాంగణంలోనే పోలీసులు బస చేశారు. హాలు ఖాళీ చేయిం చాలని యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నది పోలీసు లేనని సమత సైనిక్ దళ్ ఆరో పిస్తోంది. మరోవైపు కోడికత్తి శ్రీను కూడా విశాఖ జైలులో దీక్ష కొనసాగిస్తున్నాడు.

### ఆ దేవుడికే తెలుసు: శ్రీను తండ్రి

'కోడికత్తి' శ్రీను తండ్రి తాతారావు తన కుమారుడి పరిస్థితి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ను ఎంతో అభిమానించే తన కొడుకును ఐదేళ్లుగా జైల్లోనే ఉంచారని వాపోయారు. ఆ రోజున విమానాశ్రయంలో ఏం జరిగిందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ కనికరించి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని అర్థించారు. తన కుమారుడికి బెయిల్ వచ్చేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంలో ఎలాంటి కుట్ర లేదని ఎన్ఐఏ స్పష్టం చేసినా జగన్ వినిపించుకోవడంలేదని పేర్కొన్నారు



### దీక్ష భగ్నం చేసిన పోలీసులు

కోడికత్తి శ్రీను తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు దీక్షను శనివారం రాత్రి పోలీసులు భగ్నం చేశారు. వైద్యం కోసం శ్రీను తల్లి, సోదరుడిని ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు, సమతా సైనిక్ దళ్ మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పెట్రోల్ పోసుకుని సమతా సైనిక్ దళ్ సభ్యుడు ఆత్మహత్యాయత్నం చేసుకోగా, పోలీసులు అడ్డుకున్నారు.

అంతకుముందు దీక్ష చేస్తున్న ఫంక్షన్ హాలులో కరెంట్ సరఫరాను అధికారులు నిలిపివేయించారు. అంతే కాకుండా వాష్ రూమ్స్ కు తాళాలు వేసి ఫంక్షన్ హాల్ షట్టర్ దించేశారు. చీకట్లో దోమలు కుడుతున్నా దీనస్థితిలో కోడికత్తి శ్రీను తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు దీక్ష కొనసాగించారు.సావిత్రమ్మకు మద్దతుగా దళిత సంఘాల మహిళలు కూడా దీక్షకు దిగారు. మహిళలపై కనీస గౌరవం, కనికరం లేకుండా వాష్ రూమ్స్ కు తాళాలు వేయడంపై మహి ళలు మండిపడ్డారు. అప్పటికే సావిత్రమ్మ ఆరోగ్యం క్షీణించిందని వైద్యులు చెప్పారు. దీక్ష చేస్తున్నవారిని ఆస్పత్రికి తరలించాలని వైద్యులు చెప్పగా, ఇక్కడే వైద్యం అందిం చాలని సమతా సైనిక్ దళ్ కార్యకర్తలు పట్టుబట్టారు.

# ముస్లిం మైనార్టీలను నమ్మించి నట్టేట ముంచిన జగన్

## – ఆత్మీయ సదస్సులో వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఎండి ఫరూక్, షరీఫ్



[illegible]

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత జగన్ రెడ్డికి లేదు

### - మండిపడ్డ గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్



[illegible]

## కోడికత్తి శ్రీనుకి న్యాయం చేయాలి

### - శ్రీను కుటుంబ సభ్యుల దీక్షకు టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ సంఘీభావం

[illegible]




TEAM YELLOW
ఒక్క సాక్ష్యం
చెప్పు
జగన్